50 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం



నిధుల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ : ఉప్పల్ హిల్స్‌లో రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. కమ్యూనిటీహాల్ నిధుల మంజూరు పత్రాన్ని ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అబ్బయ్య, నవీన్ యాదవ్, కుమార్, సుధాకర్, సత్యనారాయణ చారి, రాంచందర్, సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



ఆలయంలో పూజలు చేస్తున్న ప్రకాష్‌రెడ్డి

మల్లాపూర్ : నాచారం ఎర్రకుంట కాలనీలోని నల్లపోచమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు వీఎస్.ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం దేవాలయ ఆర్చి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తికుమార్, యూత్ కాంగ్రెస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, కమిటీ సభ్యులు నర్సింగ్‌రావు, అశోక్, నాగరాజు, వాసు, ప్రభాకర్ తదిరులు పాల్గొన్నారు.

మైనంపల్లిని కలిసిన ఆర్టీసీ కాలనీ వాసులు



మైనంపల్లితో మాట్లాడుతున్న కాలనీ వాసులు

మౌలాలి : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మౌలాలి ఆర్టీసీ కాలనీ వాసులు ఆదివారం కలిశారు. రోడ్డును తవ్వి వదిలి వేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సతీష్‌కుమార్, వినోద్ యాదవ్, సాయి సుధాకర్, వినయ్‌గౌడ్, యాదగిరి, నర్సింగ్‌రావు, రిజ్వాన్, షౌకత్, బిలాల్ బాయ్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు



బోడుప్పల్ : పెంటారెడ్డి కాలనీలోని నల్ల పోచమ్మ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ హాజరై ఆదివారం పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దానగల్ల అనితి యాదగిరి, కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, తోటకూర అజయ్ యాదవ్, బొమ్మక్ కల్యాణ్‌కుమార్, సింగిరెడ్డి పద్మారెడ్డి, చీరాల నర్సింహ్మా, సుమన్ నాయక్, నేతలు పులకండ్ల జంగారెడ్డి, కొత్త కిశోర్‌గౌడ్, గోపు రాము తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



రామంతాపూర్ : బాల భారతి పాఠశాలలో ఆదివారం సీనియర్ సిటిజన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ సిటిజన్‌తో పాటు ఇతరులకు స్పెషలిస్టు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు చేశారు. ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ జలరోహిణి, డాక్టర్ దీక్షరెడ్డి, డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్‌లు రావు కేదారేశ్వరరావు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌కు ఘన నివాళి

కుషాయిగూడ : మాజీ పీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ మృతి పట్ల మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జలగం వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, మల్లికార్జున్, సురేష్‌గౌడ్, సమ్మయ్య, రమేష్, శ్రీను, సుధాకర్, అఖిల్, వెంకటేష్, సునీత, రాణి తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల అధ్యక్షుడిగా రాజేశ్వర్



రామంతాపూర్ : శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బోనాల పండుగ నిర్వహణ కోసం ఉత్సవ కమిటీ నేతల సమావేశం ఆదివారం జరిగింది. రామంతాపూర్ పరిధిలో జూలై 28న నిర్వహించే బోనాల పండుగ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బుర్ర రాజేశ్వర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా కమిటీ సభ్యులను త్వరలోనే ఎన్నుకుంటామని వారు పేర్కొన్నారు.

అలరించిన భరత నాట్యం

ఉప్పల్ : ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. శ్రీవారి పాదాలు భరత నాట్యం, కూచిపూడి డాన్ అకాడమీ గురువులు రమాదేవి శిష్య బృందంచే నిర్వహించిన భరత నాట్యం ఆకట్టుకుంది. పుష్పాంజలీ, రామ కీర్తన, జతిస్వరం, సరస్వతి, శ్లోకం, సుబ్రమణ్య కౌతం, మైసూర్ జతి, అన్నమాచార్యా కీర్తనలు తదితర అంశాలను దాదాపుగా 80 మంది కళాకారులు ప్రదర్శించి అబ్బుర పరిచారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలే..

- డంపింగ్ కేంద్రాలు ఎత్తివేత
- అవగాహన కల్పించిన యంత్రాంగం
- రిక్షా కార్మికుడికి చెత్తను అందించే విధంగా చర్యలు

స్వచ్ఛ ఉప్పల్ దిశగా అధికారుల ప్రణాళికలు





ఉప్పల్ బీరప్పగడ్డ శ్మశాన వాటిక వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు

శ్మశాన వాటిక వద్ద వ్యర్థాలను తొలగించిన తరువాత ఇలా..

ఉప్పల్ : రోడ్ల మీద చెత్త వేసినా.. డంప్ చేసినా జీహెచ్ఎంసీ అధికారులు కేసులు పెట్టనున్నారు. నిన్నటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి ఇంకో లెక్క అనేవిధంగా జీహెచ్ఎంసీ అధికారులు అడుగులు వేస్తున్నారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు చెత్తపై యుద్ధం ప్రకటించారు. రోడ్లపై చెత్త వేసే వారిపై చాలా సీరియస్‌గా వ్యవహరించనున్నారు. ఎలాంటి వారైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చెబుతున్నారు.

నిన్నటి వరకు రోడ్లపైనే..

నిన్నటి వరకు ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఎక్కడా చూసినా చెత్త కుప్పలు రోడ్డంతా మురికి మయంగా ఉండేది. ఏ ప్రధాన రహదారి చూసినా పేరుకు పోయిన చెత్త తెల్లారే సరికల్లా వీధుల నిండా దర్శన మిచ్చేది. రాత్రి పది దాటిందంటే చాలు ఇళ్లల్లోని చెత్తనంత తీసుకొచ్చి రోడ్లపైనే వేసేవారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడి అందరికి తెలిసిందే. ఆరోగ్యానికి వేల రూపాయలు ఖర్చు చేసినా లాభం లేని నేటి పరిస్థితుల్లో కేవలం శుభ్రత ద్వారానే ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆ దిశగా ఉప్పల్ సర్కిల్ అధికారులు అడుగులు వేస్తున్నారు.



ఇళ్లు శుభ్రమే కాదు.. పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని వీధులు, రోడ్లు కూడా మన ఇంటిలాగే భావించాలని అవగాహన కల్పిస్తున్నారు. చెత్తకు చెక్ పెట్టాలనే దిశగా ముందుగా ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రోడ్లపై చెత్త వేసే ప్రాంతాలను జీహెచ్ఎంసీ అధికారులు గుర్తించారు. ప్రణాళికాబద్ధంగా ముందుగా సర్వేలు నిర్వహించారు. సమస్య ఎక్కడుంది? అనే కోణంలో అధికారులు ఆలోచించారు. ఓపెన్ ప్లాట్స్‌ను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు అందజేసి ప్రహరీ నిర్మించుకునే విధంగా ఒప్పిస్తున్నారు.

మార్పు మనతోనే రావాలి...

అందురు కాదు.. ముందుగా మార్పు మనతోనే ప్రారంభం కావాలని అధికారులు సూచిస్తున్నారు. ముందుగా కాలనీల్లో, బస్తీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరిగి చెత్తను రోడ్లపై వేయవద్దని, చెత్త రిక్షా కార్మికులకు మాత్రమే అందజేయాలని కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అందుకు తగినట్లుగా స్వచ్ఛ ఆటోలను ఏర్పాటు చేస్తున్నారు. 460 మంది శానిటేషన్ సిబ్బంది, 22 మంది ఎస్ఎఫ్ఏలు, ఏడుగురు జవాన్లు, ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఒకరు సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ డీఈలు పని చేస్తున్నారు.

డంపింగ్ కేంద్రాలు ఎత్తివేత

ఉప్పల్ సర్కిల్ పరిధిలో దాదాపుగా 56 వరకు ప్రధాన కూడళ్లల్లో చెత్త డంపింగ్ కేంద్రాలు ఉండేవి. ప్రస్తుతం వాటి స్థానంలో అందమైన ముగ్గులు, అవసరమైన చోట్ల సీసీ కెమరాలు, మైక్ సెట్టింగ్‌తో 25 వరకు చెత్త డంపింగ్ కేంద్రాలు ఎత్తివేశారు. అదే స్థానంలో చెత్త వేస్తే రూ.1000 వరకు జరిమానా విధిస్తున్నట్లు బ్యానర్లు ఏర్పాటు చేశారు. చెత్త వేయడానికి ఎవరైన వస్తే వెంటనే సైరన్ మోగేలా ఏర్పాట్లు చేశారు. రాత్రి 8 గంటల నుంచి ఉదయం వరకు 25 ప్రాంతాల్లో నిరంతరం పహారా కాసే విధంగా సేవకులను ఏర్పాటు చేశారు.

స్వచ్ఛ ఉప్పల్‌గా తీర్చిదిద్దుతాం



పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం బాగుంటాం. ఉప్పల్‌లో ముందుగా చెత్త డంపింగ్ కేంద్రాలను గుర్తించాం. ఇంటింటికీ తిరిగి చెత్త వేయని ఇళ్లను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చాం. శానిటరీ సిబ్బంది, అధికారులతో దాదాపుగా మూడు నెలలు నిరంతరం శ్రమించాం. ఉప్పల్ దాదాపుగా 60 శాతం వరకు డంపింగ్ కేంద్రాలు ఎత్తివేశాం. త్వరలో 100 శాతం సచ్ఛ ఉప్పల్‌గా తీర్చిదిద్దుతాం.

- ఆంజనేయులు, డిప్యూటీ కమిషనర్

యూజీడీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

గౌతంనగర్ : సాయినగర్‌లో జరుగుతున్న యూజీడీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్‌తో కలిసి పనులను పరిశీలించారు. నెలలుగా యూజీడీ పైపులైన్, సీసీ రోడ్డు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వివరించారు. అనంతరం భవానీనగర్‌లో పర్యటించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను స్థానికులు కోరారు. కార్యక్రమంలో నాయకులు బైరు అనిల్, మల్లేష్‌యాదవ్, కిట్టు, నాగేష్ గౌడ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పంచమ వార్షికోత్సవం

మల్కాజిగిరి : గౌతంనగర్ డివిజన్ యాదవ్‌నగర్‌లోని మహాలక్ష్మి దేవాలయ పంచమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో రాముయాదవ్, శ్రీలీల, శ్రీరామ్, లక్ష్మణ్, అనిల్, మల్లేష్‌యాదవ్, నాగేష్‌గౌడ్, కిట్టు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

అల్వాల్ : మచ్చబొల్లారం డివిజన్ ధర్మారెడ్డి కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో సీసీ రోడ్లు, కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలను మార్పిడి చేయాలని, నూతన యూజీడీ పైపులైన్ పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మల్కాజిగిరి : మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారుడు జేఏసీ వెంకన్న అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి వెంకన్నను ఆదివారం పరామర్శించి చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఆయనతో పాటు రాముయాదవ్, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి

మల్కాజిగిరి : బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ అన్నారు. మల్కాజిగిరి చాణుక్యపురిలో నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ నిధులను మంజూరు చేయడమే కాకుండా నూతనంగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశమివ్వాలన్నారు. టీబీఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని, త్వరలోనే జాబ్‌మేళా, వివాహ పరిచయ వేదికలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణులు సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా రాజకీయంగా కూడా ముందుకు రావాల్సిన అవసరముందన్నారు. పంద్రంగి రామకృష్ణ, బి.టి.శ్రీనివాసన్, పర్వత వర్ధిని, శ్రీనివాసరావు, భారతి, నాగరాజు, రఘునందన్, కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మునిపల్లె శ్రీనివాస్

రజతోత్సవాలను జయప్రదం చేయండి

కుషాయిగూడ : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న దండోర రజతోత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు ఆకారం రుక్కమ్మ మాదిగ పిలుపునిచ్చారు. రజతోత్సవాల కరపత్రాలను ఆదివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, కై లాసగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ రజతోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవీంద్రభారతిలో జరిగే వేడుకలకు మాదిగలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నరసింహ, నమిల్ల భాగ్యమ్మ, రాష్ట్ర నాయకులు యోసేపు, రాష్ట్ర మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం జ్యోతి పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలే పర్యావరణ హితం

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో పర్యావరణ పరిరక్షణకు వీలుగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని నిపుణులు సూచించారు. ప్రముఖ త్రిచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో లిమిటెడ్ ఉప్పల్ భగాయత్ సమీపంలో వినాయక్ బజాజ్ పేరిట కొత్త డీలర్‌షిప్ ఏర్పాటు చేసింది. దీనిని సంస్థ వైస్ ప్రెసిడెంట్ అన్షుల్ చోప్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాసింజర్, కార్గో సేవలు అందించే విద్యుత్ త్రిచక్రవాహనాల విశేషాల గురించి వివరించారు. కార్యక్రమంలో సరికొత్త ఎలక్ట్రిక్ త్రీ వీలర్ బజాజ్ వాహనశ్రేణిని ప్రదర్శించారు.

ఇండియా గెలుపుతో సంబురాలు



మల్కాజిగిరి : టీ20 ప్రపంచకప్‌ను టీం ఇండియా గెలుచుకోవడంతో మల్కాజిగిరిలో క్రికెట్ అభిమానులు సంబురాలు జరుపుకున్నారు. దక్షిణాఫ్రికా జట్టుతో జరిగిన ఉత్కంఠ పోరులో టీం ఇండియా గెలుపొందగానే ఓల్డ్ మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన యువకులు వీధుల్లోకి వచ్చి ర్యాలీ తీశారు. బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో విశాల్, అనిల్‌యాదవ్, బాలరాజ్, సాయియాదవ్, నరసింహ, పరశురాం, బాలకృష్ణ, కుమార్, నిఖిల్, చిన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ఉప్పల్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐద్వా, డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఉప్పల్ సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలకు రూ. 2500 ఆర్థికసాయం, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్ తదితర హామీలను ప్రభుత్వం విస్మరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ముషం కిరణ్, లలిత తదితరులు పాల్గొన్నారు.

3న ఉప్పల్ సర్కిల్ డీసీతో 'సాక్షి' ఫోన్ ఇన్

ఉప్పల్ : ఉప్పల్ సర్కిల్ డీసీ అంజనేయులుతో బుధవారం సాక్షి ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నది. ఉప్పల్, హబ్సిగూడ, చిలుకానగర్, రామంతాపూర్ డివిజన్లలో పేరుకు పోయిన సమస్యలు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం డీసీకి నేరుగా చెప్పుకునే అవకాశం ఉంటుంది. బుధవారం ఉదయం 10.30 నుంచి 11.30 నిమిషాల వరకు 9705348172, ఉప్పల్ డీసీ 8008103667 నంబర్‌కు కాల్ చేసి సమస్యలను చెప్పవచ్చు.

నార్ల సురేష్‌కు సేవారత్న అవార్డు



అల్వాల్ : నార్ల సేవా సంస్థ తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వ్యవస్థాపకుడు నార్ల సురేష్‌కు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవారత్న అవార్డుతో సత్కరించింది. చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. సురేష్ మాట్లాడుతూ.. సుమారు రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్‌రాజు, కళారత్న లయన్ ఎస్పీ భారతి, దైవజ్ఞశర్మ, మధుసూదన్ రావు, విశ్రాంత జడ్జి చంద్రమహేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రం వార్షికోత్సవం



ఉప్పల్ : ఓయాసిస్ ఫెర్టిలిటీ సంతానోత్పత్తి కేంద్రం ఉప్పల్ శాఖలో రెండవ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చికిత్సల ద్వార సంతానం పొందిన దంపతులు, వారి పిల్లల కేరింతల నడుమ వేడుకలను జరుపుకున్నారు. రెండు సంవత్సరాల వ్యవధిలోనే నమ్మకాన్ని పొందడం ఆనందంగా ఉందని డా.విడి అరుణ తెలిపారు. ఐవీఎఫ్ చికిత్సలో దాదాపు 69 శాతం విజయాలను సాధించినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మల్లాపూర్ : నాచారం భవానీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ, మహిళా మండలి భవన్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్‌శేఖర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

మల్లాపూర్ : నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, చర్చి, మసీద్‌గల్లీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంచినీటి, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని జలమండలి మేనేజర్‌కి సూచించారు. అనంతరం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ మాట్లాడుతూ.. ఇందిరానగర్‌లో డ్రైనేజీ సమస్యలు లేకుండా చేశామని తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తైన వెంటనే సీసీ రోడ్డును కూడా వేయిస్తామని చెప్పారు. జలమండలి మేనేజర్ వేణుగోపాల్, కాలనీవాసులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

నేడు రాజ్‌భవన్ ముట్టడి : ఏఐవైఎఫ్



కుషాయిగూడ: నీట్ పరీక్ష పత్రాల లీకేజీ, అవకతవకలపై చర్చిండానికి రాష్ట్ర గవర్నర్ సమయం ఇవ్వక పోవడాన్ని నిరసిస్తు సోమవారం జరిగే రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. ఈసీఐఎల్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రాల అవకతవకలపై దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతుంటే ప్రధాని మోదీ స్పందించపోవడం సిగ్గుచేటన్నారు. ఈ అంశంపై గవర్నర్‌తో చర్చించడానికి అనుమతి ఇవ్వక పోవడం అప్రజాస్వామికమన్నారు. దీనిని నిరసిస్తూ సోమవారం తలపెట్టిన రాజ్ భవన్ ముట్టడిలో విద్యార్థి లోకమంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గిరిబాబు, శేఖర్, స్వప్న, వెంకట్, శ్రీను, ఆనంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.